# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన- 2 తేది:11.02.2015

తెలంగాణ జాతి గర్వించదగిన గొప్ప వ్యక్తుల్లో ఒకరైన మాజీ కేంద్ర మంత్రి జి.వెంకటస్వామిని బావి తరాలు కూడా ఎప్పటికీ స్మరించుకునే విధంగా స్మారక నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. వెంకటస్వామిని ఓ దళిత నాయకుడు మాత్రమే కాదని, దేశ ప్రజలందరికి సేవ చేసిన నాయకుడని, పేదల కోసం జీవించిన ఉన్నతమైన వ్యక్తి అని ముఖ్యమంత్రి అన్నారు. ఆయన గౌరవాన్ని పెంచే విధంగా, ఆయన బావితరాలకు గుర్తుండే విధంగా మెమోరియల్ నిర్మిస్తామని వెల్లడించారు. వెంకటస్వామి కుమారుడు, మాజీ ఎంపి జి.వివేక్ బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెంకటస్వామి మెమోరియల్ నిర్మాణంపై అధికారులతో మాట్లాడారు. నెక్లెస్ రోడ్డులో ప్రజలందరూ నిత్యం దర్శించుకునే విధంగా మెమోరియల్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు అనువైన స్థలం సేకరించాలని, సభలు నిర్వహించుకోవడానికి వీలుగా నిర్మాణం ఉండాలని, అందులో విగ్రహం కూడా నెలకొల్పాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ నిర్మాణ బాధ్యతలను హెచ్.ఎం.డి.ఎ.కు అప్పగించారు. వెంకటస్వామి వచ్చే జయంతిని ఆ మెమోరియల్ లో నిర్వహించుకునే విధంగా నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని హెచ్.ఎం.డి.ఏ. కు మెట్రోపాలిటన్ కమీషనర్ గా వ్యవహరిస్తున్న ప్రదీప్ చంద్రను ఆదేశించారు. తొలిదశ తెలంగాణ ఉద్యమం నుంచి మొన్నటి దాకా తెలంగాణ కోసం తపించిన వ్యక్తిగా వెంకటస్వామిని కేసీఆర్ కొనియాడారు. తెలంగాణలో భాగ్యరెడ్డి వర్మ కూడా దళితుల కోసం ఎంతో పాటుపడ్డారని, కానీ ఆయన చరిత్ర కూడా అందుబాటులో లేకుండా చేశారని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటస్వామి విషయంలో అలా జరగకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. అనేక పదవులు నిర్వహించిన సుదీర్ఘ అనుభవం, నెహ్రూ నుంచి మొదలుకుంటే అందరు నాయకులతో అనుబంధం ఉన్న వ్యక్తి వెంకటస్వామి అని ముఖ్యమంత్రి అన్నారు.

..........................................................................................................

**సిపిఆర్ఓ టు సియం**